
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం,28.04.2024
పేజీలు : 08
Follow :

# ఇండ్ల స్థలాలు కేటాయించండి

## మంత్రికి జర్నలిస్టుల వినతి పత్రం అందజేత

**ముత్తారం (జనంసాక్షి):**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున ముత్తారం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ముత్తారం మండల జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ తరుపున కలిశారు. మండలం లోని జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబుకి వినతిపత్రం అందజేశారు. ముత్తారం మండల పాత్రికేయులుగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నామని . సమస్యలపై నిర్భయంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలుపుతూ ప్రజలను చైతన్యవంతులుగా చేసి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కష్టపడుతున్నామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని ఇవ్వలేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మీరు మంత్రిగా ఉన్న సమయంలో మందనిలో కొంతమంది విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా ముత్తా రం మండలంలోని దరియాపూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ (143)లో ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయించాలని ఈ వినతి ద్వారా మంత్రిని కోరారు. వినతి అందించిన వారిలో జర్నలిస్టులు బగ్గని రవీందర్, బయ్యు లక్ష్మణ్, దేవరనేని శ్రీధర్ రావు, గడ్డం శ్రీధర్, పోలం చిరంజీవి, రామంచ మహేందర్, ఐలి సంతోష్ ఉన్నారు.





# త్రిముఖ పోటీలో గెలుపెవరిదో?

కరీంనగర్ ఎంపీ పీఠం ఎవరిని వరించేనో..?

## విజయం కోసం వెలిచాల, బండి, వినోద్ హోరాహోరీ..

**తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్ ప్రాతినిధ్యంలోనే ఉంది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కూడా ప్రాతినిధ్యం వహించాయి. ప్రస్తుతం జరుగునుంది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 'జనంసాక్షి" అందిస్తున్న విశ్లేషణాత్మక కథనం**

- వ్యూహ ప్రతివ్యూహాల్లో రాజకీయ పార్టీలు
- ఆసక్తికరంగా రాజకీయ పరిణామాలు

**రాజన్న సిరిసిల్లబ్యూరో(జనంసాక్షి):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రస్తుతం త్రిముఖ పోటీ ఉంటుందన్న అంచనాలు రాజకీయ పరిశీలకుల్లో ఉన్నాయి. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ మూడు పార్టీల అభ్యర్థులు ఇప్పటికే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ప్రజలను తమ వైపు తిప్పుకొనే పనిలో ఉన్నారు. ప్రజలు ఎవరి వైపు నిలుస్తారన్నది ఎన్నికల ఫలితాలు స్పష్టం కానుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా వాటిలో హుస్నాబాద్, మానకొండూరు, చొప్పదండి,వేములవాడ నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ఖాతాలో ఉన్నారు. హుజురాబాద్, కరీంనగర్, సిరిసిల్ల నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ ఖాతాలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీ ఎన్నికలలో పోటీ చేస్తున్న వినోద్ కుమార్ గతంలో కరీంనగర్ ఎంపీగా పనిచేశారు. ప్రస్తుతం కరీంనగర్ ఎంపీగా వున్న బండి సంజయ్ కుమార్ మరోమారు భాజపా అభ్యర్థిగా పోటీలు ఉండి ప్రధాని నరేంద్ర

మిగతా 2లో..

# రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు

### కామారెడ్డిఅదనపు కలెక్టర్ చంద్ర మోహన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అధికారులను అప్రమత్తం చేయడం పట్ల రైతులు కూడా ఆనందంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. శనివారం బీబీపేట్ మండల కేంద్రంలో, జనగామ, దోమకొండ మండల కేంద్రంలో, అంచనూర్, లింగులపల్లి లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రాల నిర్వహణ తీరును తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రాలలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖి అయి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్ల పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బీబీపేట్ లోని శ్రీనివాస్ ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్, జనగామ లోని ఉమా మహేశ్వరీ బాయిల్డ్ రైస్ మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఊపందుకున్నదని అన్నారు.ఇదే రోజు గత యాసంగిలో 26, 042 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో కోటి 70 లక్షలు వేయగా ఈ యాసంగిలో ఇప్పటి వరకు 19,492 మంది రైతుల నుండి 261 కోట్ల విలువ గల 1,18,394 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 125 కోట్లు చెల్లించామని అన్నారు.

మిగతా 2లో..



# 14 మంది నామినేషన్లు తిరస్కరణ

### పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) : 2024 లోక్ సభ ఎన్నికలలో 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు.నాల్గవ విడతలో పోలింగ్ జరుగనున్న పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి తెలిపారు.ఏప్రిల్ 26న శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి నమోదైన నామినేషన్ పత్రాలను పరిశీలించి భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని వివరాలు పూర్తిగా సమర్పించిన 49 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని, వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

**తనిఖీలలో జప్తు చేసిన నగదు విడుదల**

పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 23 లక్షల 61 వేల 530 రూపాయల్లో, 13 లక్షల 14 వేల 490 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంట్



ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 23 లక్షల 61 వేల 530 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి,13 లక్షల 14 వేల 490 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 10 లక్షల 47 వేల 40 రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పదిహేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 87 ఫిర్యాదులు వచ్చాయని,వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇంకుడు గుంతలు తప్పనిసరి

### భూగర్భ జల మట్టం పెరగడానికి నిర్మించుకోవాలి:మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్

**గోదావరిఖని, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :**

భూగర్భ జల మట్టం పెరగడానికి ప్రతి ఇంట్లో తప్పని సరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కోరారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు క్షీణించి పోయి ప్రమాద స్థాయి చేరుకోకముందే అప్రమత్తం కావాలని ఆయన కోరారు.ఇంకుడు గుంత నిర్మించుకోవడం వలన వ్యర్థమైన నీరు భూమి లోకి ఇంకి పరిసరాలు కలుషితం కాకుండా ఉంటాయని అన్నారు. మరో కొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పాత ఇంకుడు గుంతలను పునరుద్దరిస్తుండడంతో పాటు వాన నీటి సంరక్షణ కొరకు మరికొన్ని చోట్ల సామూహిక ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన పురపాలక చట్టం 2019 ప్రకారం ఇంకుడు గుంత నిర్మాణం చేసేలా ఇంటి ప్లాన్ ఉంటేనే భవన నిర్మాణ అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలలో ఇంకుడు గుంత ఉంటేనే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకుడుగుంత ఉన్న ఇండ్లు , అపార్ట్మెంట్లు , ఆసుపత్రులు, పాటశాలలు మొదలైన భవనాలను జియో టాగింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వంత ఇల్లు ఉన్న మున్సిపల్ సిబ్బంది తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని అన్నారు.అలాగే ప్రస్తుత నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నీరు వృధా చేయకుండా పొదుపుగా వాడాలని కోరారు. సొంత బోర్లు, బావులు ఉన్నవారు కూడా పైపుల ద్వారా ఇంటి ముందు వాకిళ్ళు, రోడ్లుపై అధిక నీరు వృధా చేయకుండా బకెట్‌లతో చల్లుతూ పొదుపుగా వాడాలని కోరారుడిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.



## త్రిముఖ పోటీలో గెలుపెవరిదో..?

మోడీ అమలు చేస్తున్న పథకాలే గెలిపిస్తాయన్న నమ్మకంతో ప్రచారంలో బిజీగా ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అనేక దాటవేతల తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు ను ఎన్నికల బరిలో నిలిపింది. పార్లమెంట్ పరిధిలో నాలుగు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉండడం కాంగ్రెస్ కు కలిసొస్తుందో లేదో వేచి చూడవలసి ఉంది, మరో మూడు నియోజకవర్గాల్లో తన పట్టు నిరూపించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. బిఆర్ఎస్ పార్టీ మూడు నియోజకవర్గాలలో శాసనసభ్యులను కలిగి ఉంది. మిగిలిన నియోజకవర్గాలలో పార్టీ క్యాడర్ ను బలోపేతం చేస్తూ పోయిన తన ప్రభల్యాన్ని నిలబెట్టేందుకు గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తోంది.

**బిఆర్ఎస్ ను ఇరకాటంలో పెడుతున్న వలసలు....**

ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి చోటామోటా నాయకులు పార్టీలు మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అన్ని నియోజకవర్గాల్లోనూ వలసల ప్రభావం తీవ్రంగానే ఉంటుందని రాజకీయ పరిశీలకుల అంచనా. భాజపా నుండి ఒక్క ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ బండి సంజయ్ పార్లమెంట్ అభ్యర్థిగా విజయం తన సొంతం అవుతుందన్న అంచనాలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ ,బిఆర్ఎస్ పార్టీలను ఎలా కట్టడి చేయగలుగుతుందో చూడాలి. ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న బండి సంజయ్ మరోసారి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్రమంలో దేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధి పనులే నన్ను ఎంపీగా గెలిపిస్తాయని ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్లమెంట్ పరిదిలోని ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారంలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ కూడా పార్టీ క్యాడర్ తో సమావేశలు నిర్వహిస్తునే ప్రచారం కొనసాగిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని ప్రకటించడంలో జాప్యం ఆ పార్టీకి కొంత నష్టమని చెప్పొచ్చు. పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించలేదు. ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, బీఎస్పీ, ఎం సిపిఐ పార్టీలతో పాటు 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లు వేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపిల మధ్య హోరాహోరి పోరు జరిగే అవకాశాలు ఉన్నాయి.

**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం...**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 42 మండలాలు, మొత్తం జనాభా 23 లక్షల 83 వేలు. ఓటర్లు 17 లక్షల 88 వేలు. స్త్రీలు తొమ్మిది లక్షల 14 వేలు. పురుషులు ఎనిమిది లక్షల 73 వేల 952. పిడబ్ల్యుడి ఓటర్లు 41 వేల 718, 85 సంవత్సరాలు దాటిన ఓటర్లు13 వేల 780, పార్లమెంట్ పరిధిలో 2194 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు

వడగాల్పుల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా జిల్లాలోని అన్ని కేంద్రాలలో నీడ కల్పించడంతో పాటు మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలకనుగుణంగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశించిన మిల్లులకు వెంటనే తరలించాలని, రైస్ మిల్లులలో కటింగ్ కాకుండా చూడాలని,అకాల వర్షాల పట్ల రైతులను అప్రమత్తం చేస్తు అవసరమైన టార్పాలిన్లు అందించాలని అన్నారు. రైతులు కూడా ఎఫ్.ఏ. క్యూ ప్రమాణాల మేరకు ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యం శుభ్రపరచి తాళ్లు లేకుండా, 17 శాతం తేమ మించకుండా ధాన్యం తేవాలని కోరారు. ఎండలు బాగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద వృద్దులు ఉండవద్దని కోరారు. కాగా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేసుకొని లారీలను తిరిగి పంపాలని రైస్ మిల్లర్లను కోరారు. సి.ఎం.ఆర్. రైస్ ను నిర్ధారించిన గడువులోగా భారత ఆహార సంస్థకు చేరవేయాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ మిల్లు యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అసాఘీంక కార్యకలాపాలకు నిలయంగా ‘శ్రీమైగ్రాండ్’

**హెూటల్ గ్రాండ్ నిర్వాహకులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి..ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్..**



**గోదావరిఖని, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలో కమిషనరేట్ ఏర్పడ్డ అనంతరం అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం లేకుండా..ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంటుందని భావించిన తరుణంలో శ్రీమయి గ్రాండ్ హెూటల్లో పేకాటను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించడం మరోసారి గోదావరిఖనిలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నయి అనడానికి నిదర్శనంగా మారింది. బడాబడా హెూటల్లు నిర్మిస్తూ పైకి హెూటల్‌గా నడిపిస్తున్నప్పటికీ కాసులకు కక్కుర్తిపడి శ్రీమైగ్రాండ్ నిర్వాహకుడు తన హెూటల్లో పేకాట ఆడడానికి ఆ హెూటల్ నిలయంగా మార్చడం సరైంది కాదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అన్నారు. సింగరేణి గోదావరిఖని ప్రాంతంలో అత్యధిక శాతం యువత ఉన్నందున ఇటువంటి చెడు వ్యసనాలు త్వరగా అలవాటు పడి గోదావరిఖని ప్రాంతంలోని యువత చెడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని శ్రీమైగ్రాండ్ హెూటల్‌ను వెంటనే సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై పీడే యాక్ట్ నమోదు చేయడం వల్ల గోదావరిఖని ప్రాంతంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఇంకేదైనా హెూటల్ నిర్వాహకులు అవకాశం ఇవ్వాలన్న భయపడే పరిస్థితులు ఎదురు అవుతాయని అన్నారు. ఒకవేళ ఈ కేసును రాజకీయ లేదా వ్యాపారుల లాబింగ్‌తో నీరుగారిచే ప్రయత్నం చేస్తే గోదావరిఖనిలో ఉన్న అనేక హెూటళ్లు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేసే నిర్వాహకులు భయపడకుండా పోతారని కనుక, మొదటిలోనే కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరుతున్నట్టు సూర్య తెలిపారు. గోదావరిఖని ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ఓవైపు నిర్విరామంగా కృషి చేస్తుంటే మరోవైపు శ్రీమైగ్రాండ్ హెూటల్ నిర్వాహకులు ఇలా అసాంఘిక కార్యక్రమాలను పెంచిపోషించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పేకాట ఉదంతంలో ఎంతపెద్దవారు ఉన్నా వెనకడుగు వేయకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని, తద్వారా ఇతరులకు కూడా భయం ఏర్పడుతుందని సూర్య తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**– అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) : రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీస్తుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, వెంకట్రావుపల్లి, ఎలిగేడు మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లను, రసీదులను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జూలపల్లి, ఎలిగేడు తహసిల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలు అందజేయాలి

**టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం**

పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) : ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలను అందజేయాలని టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ విద్యుత్ సంస్థ వారి పోల్స్ వాడుతున్నందున ఒక్కో పోల్ కు పట్టణ ప్రాంతాలలో 20 రూపాయలు, గ్రామీణ ప్రాంతాలలో 15 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, సంబంధిత సెక్షన్ ఆఫీసుకు వచ్చి ఎన్ని పోల్స్ పై ఇంటర్నెట్ సర్వీస్ వాడుతున్నారు తెలియజేయాలని, విద్యుత్ సిబ్బందితో కలిసి ఉమ్మడి సర్వేలో పాల్గొని సరైన పోల్స్ లెక్కించేటట్లు చూడాలని బి. సుదర్శనం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**పెద్దపల్లి(జనంసాక్షి) :** జూలపల్లి మండల కేంద్రంలో గల కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేసి,ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలపల్లి మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్ రెడ్డి ,పిఎసిఎస్ డైరెక్టర్ గుమ్మడి శంకరయ్య,మెండే రాజయ్య,దారవేణి పోచాలు,కామల్ల లచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరికొండ కొమురయ్య,చింతమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాసరి పరామర్శ

పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) : కాల్వశ్రీరాంపూర్ మండలంలో మల్యాల గ్రామానికి చెందిన జక్కే విద్యాసాగర్ గౌడ్ మరియు జగ్గయ్యపల్లె కి చెందిన దేవేందర్,తారుపెల్లి గ్రామానికి చెందిన బొల్లి స్వామి తల్లి మధునమ్మ, పెగడపల్లి గ్రామానికి చెందిన గౌడుగు వినోద్ కుమార్ మరియు సైండ్ల లింగయ్య , వెన్నంపల్లి గ్రామానికి రాజేందర్ లు ఇటీవల మరణించారు వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారితో ,ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్ యాదవ్. నిదానాపురం దేవయ్య , ఆయా గ్రామాల ముఖ్య నాయకులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## గొడుగుల పంపిణీ

యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) :వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, రోడ్డు పైన విక్రయిస్తున్న చిరు వ్యాపారులకు సత్యసాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో 8వ కాలనీచిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చెయ్యడం జరిగిందని సేవ సభ్యులు తెలిపారు. సత్యసాయి సేవ సభ్యులు నూక రమేష్, అనంతుల రాజు, కాసర్ల రాజమహేందర్ రెడ్డి, బుగ్గాజీ, లక్ష్మినారాయణ, కిష్టయ్య, లక్ష్మణ్, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటు ఎలక్షన్ ఇంచార్జీగా తిరుపతి

**యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) :**

తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు ఎలక్షన్ ఇంచార్జీగా యాదగిరి తిరుపతిని నియమించారు. తన నియమాకానికి కృషి చేసిన ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెట్టు సాయి కుమార్లకు ఆయన కృతజ్ఞతలు తెలలిపారు. ఆనంతరం తిరుపతి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపు కొరకు నావంతు కృషి చేస్తానన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

**కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు...**

ముత్తారం (జనంసాక్షి )ముత్తారం మండల హరిపురం గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు శనివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కలిసి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆక ర్షితులయ్యే పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మా జీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు,మండల మహిళ అధ్యక్షురాలు గోవిందుల పద్మ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, గ్రామశాఖ అధ్యక్షుడు చెన్నవేన శ్రీనివాస్, సాయి కుమార్, బోడ ప్రకాష్ రెడ్డి, రాజేందర్, సంపత్, ఎగుర్ల కుమార్, కూసా సంపత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## తండ్రికి తలకొరువుపెట్టిన కూతురు



**ముస్తాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అబ్రమేని సాయిలు బిల్ కలెక్టర్ స్థాయినుండి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పలు మండలాలలో విధులు నిర్వహించి నాలుగు సంవత్సరాల క్రితం రిటైర్మెంట్ ఉద్యోగిగా ఉంటూ తనకు వ్యవసాయ భూమిలో వరి సాగు చేసుకుంటూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఎప్పటిలాగే వడ్లను ఆరబోయడానికి పరదలకోసం మరో చోటుకు వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అంతక్రియల్లో వివిధ పార్టీ నాయకులు , ఆయనతో పని చేసిన ఉద్యోగులు, భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారు, మృతి చెందిన సాయిల్ కు ఇద్దరు కూతుళు ఉండగా పెద్ద కూతురే తండ్రి చితికి కొరివి పెట్టడం పలువురిని కంటతడి పెట్టించింది. మృతుడికి భార్య పరమేశ్వరి, పెద్ద కూతురు వెన్నెల, చిన్న కూతురు అర్చన కుమార్తెలు ఉన్నారు. కొడుకులు లేకపోవడంతో పెద్ద కుమార్తె వెన్నెల తండ్రి అంత్యక్రియలు చేసి చితికి నిప్పు పెట్టడంతో పలువురిని కంటతడి పెట్టించింది. కుటుంబ సభ్యులు కన్నీళ్ల పర్యంతమయ్యారు.

## వేసవిలో శిక్షణ ఇవ్వడానికి పీఈటీలు దరఖాస్తు చేసుకోవాలి..

గోదావరిఖని(జనంసాక్షి) :సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాల బాలికలకు) వేసవి శిక్షణకు వివిధ క్రీడాంశాల్లో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, కరాటే, బాక్సింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు అర్హత కలిగిన పీఈటీలు, నేషనల్ అండ్ స్టేట్ లెవెల్ క్రీడాకారులు ఈనెల ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తు చేసుకోవాలని ఏజీఎం (పర్సనల్) సీహెచ్. లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా క్రీడల్లో అనుభవం కలిగిన పీ ఈటిలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కలిగిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. 25 రోజుల శిక్షణకు గౌరవ వేతనం అందిస్తామని తెలిపారు.

# పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే విజ్ఞన్న

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నా రుశనివారం సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ ,కొదురుపాక,దేవునిపల్లి గ్రామాల్లో ఎలిగేడు మండలం, రాములపల్లి గ్రామాలల్లో ఉపాధి హామీ కూలీలకు,గ్రామ ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పదేళ్ళ అధికారంలో ఉన్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు, సీనియర్ కాంగ్రెస్ నేతలు మినుపాల ప్రకాష్ రావు, ధన నాయక్ దామోదర్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, ప న్నల రామన్న, రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, కొండల్ రావు, కల్లేపల్లి శంకర్, తోపాటు కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు నమ్మకద్రోహం చేసిన పార్టీలకు బుద్ధి చెప్తాం




**శంకరపట్నం, ఏప్రిల్ 27(జనం సాక్షి):**పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు నమ్మకద్రోహం చేసిన పార్టీలకు బుద్ధి చెప్తాం మాదిగల అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి మాదిగల ఐక్యతను చాటుతామని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు .బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని తాడకల్ గ్రామంలో గల అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల అత్యవసర సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై విలేకరుల సమావేశంలో ఆంజనేయులు మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత మీద అనేక సార్లు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండ మాదిగలను నమ్మించి ద్రోహం చేసిన కాంగ్రెస్, బీ ఆర్ఎస్ పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేయడమే, మాదిగల లక్ష్యమని , 2004 నుండి 2014 వరకు పది ఏండ్లు రాష్ట్రంలో దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ గురించి పట్టించుకోలేదని అన్నారు. గత పది ఏళ్ల ప్రధాన ప్రతిపక్ష స్థానంలో ఉండి కూడ ప్రధానమంత్రి ఎస్సీ వర్గీకరణ కోరుతూ కనీసం ఒక లేఖ కూడ రాయలేదని , ఎస్సీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ కేవలం మాదిగల ఓట్లను దండుకోవడనికే కపట నాటకాలు ఆడుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ కు మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని ,అలాగే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సిటు కూడా మాదిగలకు కేటాయించని కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి, కేసీఆర్ రాష్ట్రంలో పది ఏళ్ళు అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ మీద ఒక్క చర్య కూడా తీసుకోలేదని అన్నారు. పైగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మాదిగ బిడ్డల్ని జైలులో పెట్టిన క్రూరమైన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. మాదిగల చరిత్రలో శాశ్వతమైన శత్రువు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే అన్నారు. మాదిగలను అన్ని విధాలుగా అణచివేసిన కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ను భూస్థాపితం చేయాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల ఏకైక ఎజెండా అని అది నెరవేర్చే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంకిత భావంతో ఉన్నారని, అందుకోసం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ఎమ్మార్పీఎస్ నాయకులకు అనుబంధ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఎం ఎస్ పి అధ్యక్షులుగా కలకోట సమ్మయ్య , ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఆడెపు నర్సయ్య నియామకం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఇంజం వెంకటస్వామి మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారప్రతినిధి తుంగ ఆంజనేయులు మాదిగ, దండు అంజయ్య మాదిగ, నర్సయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** ప్రజలం దరూ సుభిక్షంగా సుఖ సంతోషా లతో పాడిప ంటలతో ఉం డేలా చూడాలని, రంగ నా యక స్వామి ఆశీస్సులు ప్రజ లందరిపై ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శని వారం మండ లంలోని నీరు కుల్లా మానేరు రంగనాయక స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ రంగనాయక స్వామి రథోత్సవ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటగిరి విజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, ధన నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, కోటగిరి రమేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జెసిబి యజమానికి జరిమానా విధించిన తాసిల్దార్

### బిఅనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు

### బితాసిల్దార్ అనుపమ రావు



**శంకరపట్నం, ఏప్రిల్ 27(జనం సాక్షి):**అనుమతి లేకుండా జెసిబి తో మట్టి తరలించిన వ్యక్తిపై చర్యలు తీసుకున్నట్లు శంకరపట్నం తాసిల్దార్ జోగినపల్లి అనుపమరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనుపరావు మాట్లాడుతూ పూర్తి వివరాలను వెల్లడించారు. శంకరపట్నం మండల పరిధిలోని గొల్ల పల్లె, కొత్తగట్టు లో అక్రమంగా మట్టి తరలించారని గ్రామస్తులు సమాచారం అందించడంతో ఇటీవల క్షేత్రస్థాయిలో విచారణ చెయ్యగా అక్రమ మట్టి తరలింపు జరిగినట్లు విచారణలో వెలడైందని రెవెన్యూ చట్టం ప్రకారం విచారణ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. అందులో భాగంగా రెవెన్యూ చట్టం ప్రకారం గొల్ల పల్లె గ్రామానికి చెందిన సిహెచ్ శ్రీనివాస్ అనే వ్యక్తి టీఎస్ 02 ఎఫ్ సి 0341 అనే నెంబర్ జెసిబి తో మట్టి తరలించినట్లు విచారణ వెల్లడి కావడంతో శ్రీనివాస్ కు 50వేల రూపాయల జరిమానా విధించినట్లు తాసిల్దార్ అనుపమరావు తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అనుమతులు లేకుండా జెసిబి యజమానులు మట్టిని తరలిస్తే రెవెన్యూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, జెసిబి యంత్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, యజమానులపై క్రిమినల్ కేస్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సు



సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) : మండలంలోని, గట్టేపల్లి గ్రామంలో ఉపాదిహమి, కూలిలకు,మహిళ సాదికరిత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదసు యేర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడవో గురించి మహిళల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయలలో అవసరం అయ్యే హెల్ప్ లైన్ నంబర్లు 181,1098,112,14416,14567 గురించి లేబర్ కార్డు, ప్రదాన్యత, సుకన్య సమృద్ధి యోజనవంటి కేంద్ర రాష్ట్రా పథకాలు గుడ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఉమపతి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కూలీలు పాల్గొన్నారు.

# ధర్మశాస్త్ర గోశాల లోని గోవులకు దాన అందజేత



**సుల్తానాబాద్,27(జనంసాక్షి) :** మున్సిపాలిటీ లో గల శ్రీ ధర్మశాస్త్ర గోశాల లోని గోవులకు 50/కిలోల తౌడు పూసాల గ్రామ వాస్తవ్యులు, కోట సంపత్ రెడ్డి, కోట లక్ష్మి కూతురు కోట ప్రియాంక గోమాతలకు పూజ చేసి అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్రగోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య,ఎనగందుల శివకృష్ణ, జాకీ రమేష్, నల్ల వెంకటేష్.నూక రామదాస్, గుండా రవీందర్ పాల్గొన్నారు. దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవం



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం భారత రాష్ట్ర సమితి ఆవిర్భవ దినోత్సవం ఘనంగా బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి జడ్పిటిసి కార్యలయం ఆవరణలో గులాబి జెండాను ఎగరవేశారు. జడ్పిటిసి చీటీ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్రంలో ప్రశాంత ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించి రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. దేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడలంటే వచ్చే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకే ఓట్లు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్, నాయకులు కొండ రమేష్, సీత్యనాయక్, ప్రదీప్‌గౌడ్, ఎలసాని మోహన్, అందే సుభాష్, హసన్, పందిర్ల పర్శరాములు, శ్రీనివాస్, శ్యామలలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా ఎం. ఎస్. ఆర్. వర్ధంతి వేడుకలు

## మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమిరెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ, మాజీ పిసిసి అధ్యక్షులు దివంగత నేత ఎం.సత్యనారాయణరావు(ఎం ఎస్ ఆర్) మూడవ వ వర్ధంతి వేడుకల సందర్భంగా శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని కాకాతీయ బిల్డింగ్ సర్కిల్ వద్ద జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి అధ్వర్యంలో యం.స త్యనారా యణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఎం ఎస్ ఆర్ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడని, ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తి అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు పిసిసి అధ్యక్షులు గా ఉన్న సమయంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు చేసి తెలుగుదేశం ప్రభుత్వాన్నీ గద్దె దింపి ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయడం లో కీలక పాత్ర పోషించిన మహనీయుడని ఎం ఎస్ ఆర్ ను కొనియాడారు. అటువంటి వ్యక్తి ఇప్పుడు మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు .యువత ఎం ఎస్ ఆర్ ని ఆదర్శంగా తీసుకొని అతని అడుగు జాడల్లో నడువాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,దిడ్డి రాము, శ్రీపతి నరేశ్, జమ్మికుంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, మైస మహేందర్, కాగితం శ్రీనివాస్,గొట్టె ప్రభుదాస్,చిలువేరి రాజమౌళి, గుర్రపు మురళి, గడ్డం దిక్షిత్,రొమాల రాజ్ కుమార్,మైస సురేష్, గుర్రపు ప్రవీణ్,మైస రవి,ఇల్లందుల శివ, ఉపేందర్, కైలాసకోటి మహేందర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం రోడ్డుపై అడ్డంగా పోసి ప్రమాదానికి గురిచేసిన వ్యక్తి పై కేసు నమోదు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట శివారు లోని రైస్‌మిల్లు సమీపంలో వరి ధాన్యం రోడ్డుపై అడ్డంగా పోసి ఏర్పుల రాములు(45) అనే వ్యక్తి ప్రమాదానికి గురి చేసినందున శనివారం ముక్క నరేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు సిఐ బి శ్రీనివాస్ తెలిపారు. సిఐ వివరాల మేరకు రాజన్నపేట గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై గొల్లపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి రాజన్నపేట గ్రామానికి వస్తుండగా రాజన్నపేట గ్రామశివారులో రైస్‌మిల్లు వద్ద రోడ్డుపై కిష్టునాయక్ గ్రామానికి చెందిన ముక్క నరేష్ వరి ధాన్యాన్ని పేర్చడం జరిగింది. రాములు అది గమనించక ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు గాయమై మండల కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని భార్య ఏర్పుల స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. రోడ్లపై ఎవరైనా వడ్లు నిర్లక్ష్యంగా అడ్డంగా పోసి ప్రమాదానికి గురయ్యే విధంగా చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ శ్రీనివాస్ తెలిపారు.

# బిఆర్ఎస్ సింగిల్ విండో చైర్మన్ ఆద్వర్యంలో ప్రచారం



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శని వారం ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆద్వర్యంలో బిఆర్ ఎస్ పార్లమెంట్ సభ్యులుగా బోయినపల్లి వినోద్‌కుమార్ కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేయడం జరుగుతుందన్నారు. 5 సంవత్సరాలు ఎంపిగా ఉన్న బండి సంజయ్ ఏ ఒక్క అబివృద్ధి పని చేయలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపిగా ఉన్నప్పుడు వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాలలో కనిపిస్తుందన్నారు. ఈ విషయం ప్రజలు కూడా స్వచ్ఛందంగా చెప్పడం జరుగుతుందన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి వినోద్ కుమార్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పందిర్ల నాగరాణి, ఎలగందుల అనసూయ, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, నాయకులు ఎలగందుల నర్సింహులు,ఎడ్ల లక్ష్మణ్, అజీమోద్దీన్, హసన్, దర్వేష్, శ్యామలలు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించండి ఇండియా కూటమిని గెలిపించండి కే చంద్రశేఖర్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనం సాక్షి)** బిజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సి ఐ టి యు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విజ్ఞాన భారతి కళాశాల లో శని వారం పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు కార్మిక రంగాల పాత్ర కార్మిక రంగాల కర్తవ్యం ఎన్నికల అంశం పై ఆయన మాట్లాడారు. మతోన్మాద బిజెపిని ఓడించాలని ఇండియా కూటమిని అధిక మెజార్టీతో గెలిపించాలని కార్మిక రంగాలకు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ అనేక వాగ్దానాలు చేసి పది సంవత్సరాలుగా మోసం చేసిందని బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 43 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను అటు ప్రజలను రైతాంగాన్ని మోసం చేసింది ఢిల్లీలో రైతులు 1 సంవత్సరం 6 నెలలు రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని పోరాటం చేస్తే వారిపై లాఠీచార్జ్ నిర్బంధాలు కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేయాలని అనేక కుట్రలు చేసిందన్నారు. ఈ ఉద్యమంలో 600 మంది రైతులు చనిపోయారని ఒక పక్క కరోనా ప్రజల ప్రాణాలు తీస్తా ఉంటే దేశవ్యాప్తంగా ప్రజలు ఇంటికే పరిమితమై ఇండ్లలో ఉంటే రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల ప్రాణాలతో చెలగాటమాడిందని, కార్మిక చట్టాలను 43 రద్దుచేసి నాలుగు కోడ్స్ తీసుకొచ్చి ఈరోజు కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని, బీడీ పరిశ్రమ పైన బీడీ కట్ట పైన పుర్రె గుర్తును తీసుకొచ్చి 18% జిఎస్టి వేసి బీడీ రంగాన్ని నాశనం చేసిందని, బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని రంగాల కార్మికులు మున్సిపల్ ఆశ వర్కర్స్ అంగన్వాడి వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ మధ్యాహ్న భోజన వర్కర్స్, ఐకెపి వర్కర్స్ ఫ్యాక్టరీలలోపని చేసే వర్కర్స్ అనేక రంగాల కార్మికులు ఆలోచించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సిఐటియు ఆల్ ఇండియా కమిటీ నిర్ణయించిందని, దీన్ని అన్ని రంగాల కార్మికులు మండల సదస్సులు జిల్లా సదస్సులు గ్రామ సదస్సులు నిర్వహించి ఈ విషయాన్ని కార్మికులకు ప్రజలకు తెలియజేయాలని మతోన్మాద బిజెపిని ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కే రాజనర్స్, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు బాబాయ్, ఆశా యూనియన్ అధ్యక్షురాలు సుధా .మున్సిపల్ టౌన్ అధ్యక్షులు ప్రభాకర్. బాల్ నర్సు జిల్లా అధ్యక్షులు గ్రామ పంచాయతీ మరియు స్టీమ్ వర్కర్లు అసంఘటిత రంగ కార్మికులు హమాలి ఆటో ఇతర రంగ కార్మికులు పాల్గొన్నారు.

# మంథని వాసికి అరుదైన గౌరవం

## ఎస్ వి ఆర్ వెంకటేష్ కు గౌరవ డాక్టరేట్




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన వేల్పుల వెంకటేష్ కు అరుదైన గౌరవం లభించింది. శనివారం యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, నైజీరియా వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. తమిళనాడు ఊటీలోని గేమ్ పార్క్ గ్రాండ్ హోటల్లో డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోపికృష్ణన్ పాల్గొన్నారు. సీనియర్ రేడియాలజిస్ట్, కల్పవృక్షం ట్రస్ట్ ఫౌండర్ భానుప్రియ ఘనంగా సత్కరించి డాక్టరేట్లను అందించారు. సామాజిక సేవ, భక్తి గీతాలు, సొంత రచనలతో పాటలు రాయడం, పాడడం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసినందుకు సంతోషంగా ఉందని వెంకటేష్ తెలిపారు. డాక్టరేట్ మరింత బాధ్యత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఎస్ వి ఆర్ వెంకటేష్ కు డాక్టరేట్ రావడం పట్ల మంథని పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# వడదెబ్బ నివారణకు ఉచిత హోమియో మందు పంపిణీ



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు లోని వడదెబ్బ నివారణకు హోమియో మందు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ హోమియో మందును గోదావరిఖని లోని రమేష్ బాబు హోమియో డాక్టర్ సౌజన్యంతో అందించడం జరుగుతుంది. వడ దెబ్బ తగలకుండా నివారణ లాగా ఇప్పుడు ఒకసారి వేసుకున్న ట్లయితే నెల రోజుల వరకు రక్షింపబడతారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సానా రామకృ ష్ణారెడ్డి కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి లింగమూర్తి , కారోబార్ భూమయ్య పాల్గొన్నారు వడ దెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ పులి లక్ష్మణ్ పాల్గొని అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**(జనంసాక్షి)** :బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేసిన బిఆఎస్ పార్టీ మం డల అధ్యక్షులు భోంపెల్లి సురేం దర్ రావు ఈ కార్యక్రమంలో , ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధించుకొని 10 సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు అభివృద్ధిలో ముందడుగు వేసిందంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైంది, ఇప్పుడున్న పాలకులు, ఫోటోలకు మాత్రమే పరిమితమయ్యారు ప్రజలు పట్టించుకునే నాధుడే కరవయ్యారు పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బోయినిపల్ శ్రీనివాస్ , బీఆర్ఎస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి , మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ వెంకట నర్సింగ రావు , చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడ్చుర్ల దేవయ్య , ముస్తాబాద్, పార్టీ నాయకులు కంచం నరసింహులు ,శీలం స్వామి, సుంచు సుధాకర్, ముక్క మల్లయ్య, తాళ్లరాజు,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, సతీష్,బిక్షపతి శెరయ్య,వెంకటేశ్వర్ రావు, విశ్వనాథం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ బాధితుడికి ఛత్రపతి శివాజీ యువసేన ఆర్థిక సహాయం



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం కేంద్రానికి చెందిన తోటపెల్లి భూ మయ్య గొంతు నొప్పి తో కరీంనగర్ లోని ఆరోగ్య మల్టి స్పెషలిటీ హాస్పిటల్ లో చేరగా క్యాన్సర్ గా తేలగా, నాలుక తీసివేసి ఆపరేషన్ చేయాల్సింది గా డాక్టర్లు సూచించారు. దానికి రెండు లక్షల పైగా అవసరం కాగా, రజాక కుల వృత్తి చేసే నిరుపేద కుటుంబానికి చెందిన తోటపెల్లి భూమయ్య పరిస్థితి కీ చలించిన ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, కార్యకర్తలు, బంధు, మిత్రులు అందరి నుండి సేకరించిన మొత్తం 42,000/- (నలభై రెండు వేల రూపాయలు) అతని వైద్యం ఖర్చులు నిమిత్తం భాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, ఛత్రపతి నాయకులు జంగపెల్లి శ్రీనివాస్, రవి, బొడ్డుపెల్లి రవి, తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందించిన ఛత్రపతి శివాజీ యువ సేన వారికి భూమయ్య కుటుంభం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా పేద కుటుంబానికి సాయం



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బుర్రకా యల పల్లెలో పేద కుటుం బానికి చెందిన కందుల చంద్రయ్య, వయసు దాదాపు 55 సంవత్సరాలు అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా శనివారం 25కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెర్ జంగపల్లి లక్ష్మన్ కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, సజ్జనపు చంద్రం, కామ సంతోష్, మాటేటి శ్రీనివాస్, వెంకటేష్, చుంచు శ్రీనివాస్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని మేరుగు అంజా గౌడు

**ముస్తాబాద్ ఏప్రిల్ 27 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మేరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో శక్తికేంద్ర ఇంచార్జ్ లు,బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి హిందు టైగర్ బండిసంజయ్ కుమార్ గారి విజయంకోసం సన్నాహక సమావేశం నిర్వహించారు.రేపటి నుండి ప్రతి గ్రామంలో ఇంటిటికి తిరిగి గత పదేళ్లలో బీజేపీ చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ ,జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి,మీస సంజీవ్,శ్రీనివాసరావు,ప్యాక్స్ డైరెక్టర్ ఎల్లగిరి,మరియు శక్తి కేంద్ర ఇంఛార్జీలు వెంకటేష్, మహేందర్,రమేష్ రెడ్డి,జిల్లెళ్ళ మల్లేష్,కొలకృష్ణ మీసాశంకర్,బాల్ రెడ్డి.కళ్యాణ్,చికోటి మహేష్,పాల్గొన్నారు

# గణనాథునికి ఘనంగా పూజలు



**మంథని, (జనంసాక్షి)** : గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అలాగే దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొం టున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. ప్రతి మనిషి తన దై జీవితంలో ఎదుర్కొం టున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9 గంటల 58 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారి ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలం కరించారు. దేవతలలో మొట్ట మొదట పూజిం చబ డే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నే శ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగు తుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నే శ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## మంత్రి పొన్నంకు సన్మానం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి).**రాష్ట్ర రవాణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారం సాయంత్రం వేములవాడలోని మున్నూరు కాపు నిత్యానదాన సత్రంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య సన్మానించారు. ఎంపీ ఎన్నికల పర్యటనలో భాగంగా వేములవాడకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ సత్రానికి రావడంతో ఆయనతో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమె ంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్రం ట్రస్టు సభ్యులు కూరగాయల మల్లేశం, కొండ లక్ష్మణ్, కూరగాయల కొమురయ్య పాల్గొన్నారు.

# బోనం ఎత్తుకున్న జెడ్పిటిసి





**ముస్తాబాద్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల ఆవునూరు గ్రామంలో శనివారం ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ముస్తాబాద్ మండల జడ్పిటిసి గుండం నరసయ్య పోచమ్మ బోనం, సమర్పించారు డప్పు చప్పులతో బైండ్ల వాళ్ళ ఆటపాటలతో బోనాలతో రాలి పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు, బోనంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ అమ్మవారికి నావైద్యం సమర్శించారు అనంతరం ఒడి బియ్యం పోసి కట్ల కానుకలు సమర్పించుకున్నారు, ఈ సందర్భంగా జడ్పిటిసి గుండం నరసయ్య,మాట్లాడుతూ, పోచమ్మ తల్లి దీవెన మండల ప్రజలకు ఉండాలి, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి పాడి పంటలు వ్యవసాయం రంగంలో రైతులు బాగుండాలని ఆ పోచమ్మ తల్లి ని వేడుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బండ చంద్రశేఖర్ రాజు, మంత్రి రాజయ్య, బత్తుల శ్రావణ్, చంద్రయ్య, గుండం అభిలాష్, మాల కుల బంధువులుఅధిక ,సంఖ్యలో మహిళలు పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

## గడపగడపకు బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె, కిష్టంపల్లె లో శనివారం పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్, మంథని నియోజకవర్గ బీఆం ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రజలను కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం ప్రజలనశంకర్, తోట రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో మంత్రి పూజలు

### విద్యార్థిని అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**ముత్తారం( జనంసాక్షి )**ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ శనివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికై మంత్రి పదవులు చేపట్టి మొట్టమొదటిసారిగా గ్రామానికి చెనవేన రిషికకు 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించడంతో ఆమెను మంత్రి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు గోవిందుల పద్మ,,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, చెన్నవేన కుమార్, అనుముల సంపత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగలంతా ఏకమై మనకు హామీలు ఇచ్చి మోసం చేసిన పార్టీల కు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థి కొంకటి లింగమూర్తి మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేశాయని మాదిగ రిజర్వేషన్ చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు ఓట్లు వేయించుకున్నారే తప్ప హామీలు నెరవేర్చ లేదని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రధాని మోడీ మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే మాదిగ రిజర్వేషన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చాడని కాంగ్రెస్ పార్టీ ఉషా మెహర కమిషన్ వేసి కమిషన్ రిపోర్ట్ మాదిగ ఉపకులాలకు అనుకూలంగా ఇచ్చిన కాంగ్రెస్ పది సంవత్సరాలు అధికారంలో ఇస్తానని కేసీఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆయన ఎద్దవా చేశారు. కాబట్టి దళితులను మోసం చేసిన పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీకి సపోర్ట్ చేయడం హాస్యాస్పదమన్నారు.